# గాయత్రి మంత్ర అవగాహన

**మాస్టర్ పార్వతీకుమార్**

ధనిష్ఠ
విశాఖపట్నం.

ప్రథమ ముద్రణ : 2004 ప్రతులు : 1,000
ద్వితీయ ముద్రణ : 2008 ప్రతులు : 2,000
తృతీయ ముద్రణ : 2011 ప్రతులు : 1,000

అన్ని హక్కులు గ్రంథకర్తవి.

వెల : రూ॥ **10-00**

ప్రాప్తిస్థానము :
జగద్గురు మందిరము
(ది వరల్డ్ టీచర్ టెంపుల్)
'రాధామాధవమ్', 14-38-2, ముప్పిడి కోలనీ,
విశాఖపట్నం - 530 002.
ఫోన్ : 0891-2701531

e-mail : dhanishta@rediffmail.com

ముద్రణ :
ఎక్సేలియన్ ప్రింటింగ్ స్కూల్
విశాఖపట్నం - 530 016.
☏ 0891-2747320, 9848075132.

# ధనిష్ఠ

"ధనిష్ఠ" అనగా ధనపూరిత దివ్యవాయువు. ధనమనగ దివ్య సంపద. అది కేవలము డబ్బుకాదు. డబ్బుతో సంపదను కొలువలేము, కొనలేము. సంపద జీవనవైభవము నకు సంబంధించినది. మన శ్రుతులలో అగ్ని, వాయువు, ఇంద్రుడు, బృహస్పతి యిత్యాది దివ్యప్రజ్ఞలను ధనమనిరి. ఆర్షవిజ్ఞానమే నిజమైన ధనము. అట్టి ధనమును కూర్పు చేసి వ్యాప్తి చేయుటకు "ధనిష్ఠ'' 1992లో జనించినది.

"ధనిష్ఠ", డా॥ కంభంపాటి పార్వతీకుమార్‌గారి వాక్కును సి.డి., ఆడియో, వీడియో క్యాసెట్ల రూపములోను, పుస్తక ముల రూపములోను భద్రపరచి సత్సాధకుల కందునట్టి యజ్ఞార్థకర్మను చేపట్టినది.

"ధనిష్ఠ" ఒక చక్కని గ్రంథాలయమును, ధ్యాన మందిరమును, సద్గోష్ఠికై వలసిన వాతావరణమును - "జగద్గురు మందిరము''గ ఏర్పరచి, ఆసక్తి కలవారికి ధ్యానము, స్వాధ్యాయము నేర్పుచున్నది.

## సంకలనకర్త : డాక్టర్ కంభంపాటి పార్వతీకుమార్

**మా**తృదేశము మొదలుగా ఉత్తర అమెరికా, లాటిన్ అమెరికా మరియు ఐరోపా ఖండములలోగల ఆధ్యాత్మిక జిజ్ఞాసువులకు ప్రచోదనము కలిగించుచూ, భక్తి, జ్ఞానము, వైరాగ్యము, యోగాభ్యాసము యిత్యాది విషయములలో బోధనలు గావించుచూ, పరమగురువుల మార్గాను యాయులకు వెలుగు దారి చూపించుచున్న సత్సాధనా సంపత్తిగల నవయుగ యోగ మార్గదర్శి డాక్టర్ కంభంపాటి పార్వతీకుమార్‌గారు. వారి బోధనలు లెక్కకు మించి యున్ననూ, పలురకములైన విషయ, విజ్ఞాన బోధనలుగా తెలియవచ్చును. అవి బోధనలుగానే కాకుండా నిత్య జీవితమున అనుసరణీయమై, ఆచరణయోగ్యమై, ఆచరించు వారికి సత్యదర్శనమున సత్వర ఫలితముల నందించు చున్నవని తెలుపుట అతిశయోక్తి కానేరదు.

సాంఘిక, ఆర్థిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక, కళా రంగములలో వారి నిరంతర సేవలను గుర్తించి, గౌరవించి, ఆంధ్ర విశ్వకళా పరిషత్ "డాక్టర్ ఆఫ్ లెటర్స్" పట్టానందించి, ఆదర్శవంతమైన వారి సేవలను కొనియాడినది.

ఆర్థిక, సాంఘిక, సేవారంగములలో - మానవాళి మనుగడలో సుఖము, శాంతి పరిమళింపజేయు సూత్రముగా ఆధ్యాత్మికత అలరారినప్పుడే, దానికి సాఫల్యత, సార్థకత ఉండునని, "మానవ సేవయే మాధవసేవ" అను మాటకు సరియైన అర్థము యిదేనని శ్రీ కుమార్‌గారు తమ ప్రవర్తన ద్వారా తెలియపరచుచున్నారు.

శ్రీ పార్వతీకుమార్ బాధ్యతగల గృహస్థు, పేరున్న ఆర్థిక సలహాదారు, విజ్ఞానమును వికసింపజేయు గురువు, శారీరక-మానసిక రుగ్మతలను తొలగింపజేయు వైద్యులు, అనేక గ్రంథముల సంకలనకర్త, నిగర్వి, నిర్మల హృదయులు.

జ్ఞానము ఏ ఒక్కరికి చెందినది కాదనియు, జ్ఞానులు సైతము అందరునూ జ్ఞానమునకే చెందిన వారనియూ, జ్ఞానమే సరియగు వాహికల నెన్నుకొని తనను తాను ప్రకటించుకొను చుండుననియూ, అందుచే నిజముగా ఎవ్వరూ గ్రంథకర్తలు కాజాలరనియూ, సంకలన కర్తలే ననియు శ్రీ కుమార్‌గారి దృఢవిశ్వాసము. విశేష పరిజ్ఞానము గల ప్రతిభావంతు లైనప్పటికి సౌశీల్యముతో సామాన్యుల మిత్రత్వము నభిలషించు సమవర్తి.

శ్రీ పార్వతీకుమార్‌గారి ఆధ్వర్యమున ఎన్నియో ధార్మిక సంస్థలు దేశవిదేశములలో పరహితసేవ గావించు చున్నవి. "పరహితము పరమధర్మ" మను ఆర్యోక్తి వారి జీవితమును నడిపించు చున్నది. భగవద్ధ్యానము, స్వాధ్యాయము, పరహితములకు త్రిధాబద్ధులుగా ఎందరో ఆస్తికులకు వారు ప్రపంచమున ప్రచోదనము గావించు చున్నారు. పరమగురు పరంపర వారి కాదర్శము.

**- ధనిష్ఠ**

# గాయత్రి

భారతీయ సంప్రదాయమున అనాదికాలముగా ఆరాధింపబడుచున్న దైవము బ్రహ్మము. అది సత్యము, పరము. దేని నుండి ప్రకృతి, చైతన్యము, శక్తులు, జీవులు, గోళములు ఏర్పడునో, ఆ మూలతత్త్వము నారాధించుటకు మూలసూత్రము. దానిని ఋషులు 'గాయత్రి' అని పిలచిరి. మోక్షమును కోరువారు, బ్రహ్మమునకై ఆరాటపడు వారు పరమునే ధ్యానింతురు.

"సత్యం పరం ధీమహి" (సత్యము, పరము అయిన దానిని మేము ధ్యానింతుము అనునది

గాయత్రి మూలసూత్రము). దీనినే విశ్వామిత్ర మహర్షి గాయత్రీ మహామంత్రముగా దర్శించిరి. ఏది సృష్టికిని, మనకును, సర్వమునకును ప్రేరణ కలిగించుచున్నదో, ఏది వెలుగులకు మూలమో దానిని మా బుద్ధి ప్రచోదనమునకై ధ్యానించుచున్నా మని గాయత్రి మంత్రార్థము. ఇది తెలుసుకొని అర్థ వంతముగ గాయత్రి మంత్రగానము, ధ్యానము గావింతురని మాస్టర్ పార్వతీకుమార్‌గారు గాయత్రీ మహా మంత్రమును గూర్చి తమదైన శైలిలో యిచ్చిన ప్రవచనమును జిజ్ఞాసువులకు అందించుచున్నాము.

4-8-2004,
విశాఖపట్నం

- ధనిష్ఠ

# గాయత్రి మంత్ర అవగాహన

**జ**గద్గురుపీఠము నందు ప్రాణప్రదమైన విషయములు రెండు ఉన్నవి. మొదటిది శ్రీ గురు ప్రార్థన, రెండవది గాయత్రి మంత్రము ధ్యానము చేయుట (బృందగానము). ఇవి రెండూ శ్రద్ధాభక్తులతో రోజూ నిర్వర్తించుకొనే వారికి, సర్వ విధముల అభివృద్ధి వుంటుంది. అలా నిర్వర్తిస్తున్నట్లు నటించేవారికి అభివృద్ధి ఉండదు.

మాస్టర్ ఇ.కె. గారు మనకు గురురూపముగా

గాయత్రిని యిచ్చినవారు. వారు గాయత్రిని దర్శనము చేసినవారు. వారి ముఖము నుండి గాయత్రిని విని, మనం అందుకొని, వృద్ధి చేసుకొనటం అనేది మన కర్తవ్యం. ఈ గాయత్రి వివరణం ముఖ్యముగా పిల్లల కోసము మొదలు పెట్టటం జరిగింది.

భారతీయులైయుండి, భారతదేశంలో పుట్టి గాయత్రి తెలియనివారు పశుప్రాయులు. ఎవరు గాయత్రిని మూడు రకాలుగా, శ్రద్ధా భక్తులతో గానం చేసి, ధ్యానం చేసి, జపం చేస్తారో, వారికి ఋషులు యిచ్చిన మార్గము ననుసరించి, బుద్ధి ప్రచోదనం జరుగుతుంది.

ఋషి వాక్కు సత్యమైనది. దానిని అనుసరించిన వారికి తప్ప దాని విలువ ఇతరులకు తెలియదు. గాయత్రి మంత్రముకన్న ఉత్తమోత్తమమైన మంత్రము లేదు. గాయత్రి మాతకంటె మించిన కరుణా మయమూర్తి, జ్ఞానప్రదాత లేదు. మనకు చదువు, బలం పెరగా లన్నా, మనలో తేజస్సు వచ్చి మనం ఆకర్షణీయంగా వుండాలన్నా, మనలో అవగాహన చేసుకొనగలిగే శక్తి, మేధస్సు పెరగాలన్నా, మనకు జ్ఞానాన్ని, బలాన్ని, దీక్షను, ఆరోగ్యమును, సమస్తమును యిచ్చేది గాయత్రి. అటువంటి గాయత్రిని మాస్టరుగారు మనకు అందించారు. ఈ మంత్రజపం చెయ్యటం వలన

మనలో ఓజస్సు పెరిగి మాటిమాటికి జబ్బులు రావు. గురు ముఖముగా భక్తిశ్రద్ధలతో గాయత్రి జపిస్తే దానికొక ఫలితము ఉంటుంది. లేకపోతే మాస్టర్ ఇ.కె.గారి అనుయాయులమని చెప్పు కోవటము మిగులుతుంది. మన నుండి ఏ కార్యక్రమాలు జరుగవు. మనకు మనము ఉద్ధరించుకోలేము, పదిమందిని అసలే ఉద్ధరించ లేము. మాస్టరుగారు ఇచ్చిన గాయత్రిని జగద్గురు పీఠములో ఏదో కాకతాళీయంగా చెప్పుకొంటే చాలదు. ఒక పద్ధతి ప్రకారము చేసుకోవాలి. వేద పండితులు చెప్పుకొనే విధంగాకాక నాదైన భాషలో నేను వివరిస్తున్నాను.

మనలో వున్న గాయత్రిని చూస్తూనే, దానిని ధ్యానము చేస్తూనే, మనము గానము చేయాలి. మనము గాయత్రిని ఎంత గానంచేస్తే అది మనలను అంత రక్షిస్తుంది. అన్ని మంత్రములకు మూలము గాయత్రి, అందుచేత గానము చేస్తున్న కొలదీ రక్షించేది గాయత్రి. గానం చేయటం అంటే ఎలుగెత్తి బాగా గానం చేయాలి. ఇలా చేయటం వలన శరీరము లోపలగల గ్రంథులు ఉత్తేజము చెందుతాయి. దీనివలన శరీర దారుఢ్యము పెరుగుతుంది. గాయత్రిని బాగా పాడాలి, వినాలి. లేకపోతే లాభము ఉండదు. మనస్సు నిలచి గానము చెయ్యాలి. అంటే దాని

అర్థం తెలుసుకొని అప్పుడు గానము చెయ్యాలి. అలా చేయటంవల్ల మొదట రక్షణ, రెండు మన తెలివిని పదను పెట్టుట జరుగుతుంది. **"ధియో యో నః ప్రచోదయాత్"** (మా బుద్ధులు ప్రచోదనము చేయుగాక! అని అర్థము.) అప్పుడు మనకు ఎప్పుడెప్పుడు ఏమి చేసుకోవాలో, ఎలా చేసు కోవాలో ఎవ్వరూ చెప్పనక్కరలేని స్థితి వస్తుంది. మన బుద్ధికే అన్నీ తెలుస్తాయి. దాని ప్రకారం చేసుకొని పోవచ్చును. ఏ కర్తవ్యమునైనా ఎలా నిర్వర్తించాలో చక్కగా మనకు తెలియ జేయు శక్తి గాయత్రి. ఒకటి రక్షణ ఇస్తుంది. రెండు, అమ్మవారు లేదా గురువు మన

మార్గమును సుగమము చేసి కర్తవ్య నిర్వహణ సుగమము చేస్తారు. బుద్ధి ఎలా ప్రచోదన చేస్తుంది అంటే టార్చిలైటు వేస్తే ఆ వెలుగులో మనకి దారి ఎలా కనిపిస్తుందో అలాగ ప్రయాణం సాగుతుంది గాయత్రి వెలుగులో.

మనలో ఫాలభాగమున, బొట్టు పెట్టుకొనే చోటుకి కొంచెము పై భాగమున గాయత్రి వెలుగు వుంటుంది. అక్కడి నుండి మనకు మార్గ దర్శకత్వం వహిస్తుంది. రక్షణ యిస్తుంది. విపరీతమైన అవగాహన వస్తుంది. సృష్టిలో అన్నింటిగూర్చి, దైవము గూర్చి, మంచి గ్రంథ ముల గూర్చి అవగాహన మనకి యిస్తుంది.

ఇంత కంటె మనకి కావల్సింది ఏముంది? ఇది ఋషులు సాధించి పెట్టారు. మనకి ఇచ్చారు. గాయత్రిని మనకి అందించినవారు విశ్వామిత్ర మహర్షి, కాబట్టి గాయత్రి మంత్రము చేసే ముందు మనము ఋషులను, గాయత్రిని తలచు కొని మంత్రము చెయ్యాలి.

**గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః ।**
**గురుస్సాక్షా త్పరంబ్రహ్మ తస్మై శ్రీగురవే నమః ॥**

అనే శ్లోకము చెప్పుకొని గాయత్రిని పఠించాలి. ఏ మంత్రము చేసినా, ముందు గురుమంత్రము చేయాలి. ఎందుకంటే సకల మంత్రములు గురువునందు సిద్ధి పొంది ఉంటాయి. కనుక

ఆయన ద్వారా మనము మంత్రము ధ్యానము చేస్తే సిద్ధిస్తుంది.

గాయత్రి అంటే గానము చేసేది. ఇది మూడు విధాలుగా పనిచేస్తుంది 1. సిద్ధించేది, 2. రక్షించేది, 3. ఆత్మదర్శనం చేయించేది. ప్రతి వాళ్ళలో 'నేను' అంటే ఏమిటో తెలిపేది, పరిపూర్ణ జ్ఞానాన్ని యిచ్చేది. ఋషులు గాయత్రిని దర్శించి మనకి ఇచ్చారు కనుక గాయత్రిని ఆరాధన చేసే క్రమము ఉన్నది.

గాయత్రి అమ్మవారా? అయ్యవారా? అనే ప్రశ్నలకు సమాధానంగా గాయత్రిని ఒక వెలుగు అన్నారు. ఈ వెలుగు స్త్రీ మూర్తా? లేక పురుషుడా?

స్త్రీ అనగా వెలిగించే దానికి వెనుక ఒకటి వుండి దాని నుండి వెలుగు వచ్చింది కాబట్టి స్త్రీ అంటారు కొందరు. ఆ వెలుగులో నుండే అంతా వచ్చింది కనుక పురుషుడు అంటారు కొందరు. మనము ఈ స్త్రీ – పురుష తత్త్వముల గూర్చి ఆలోచించ నక్కరలేదు. ఫాలభాగమున వెలుగును బాగుగా ధ్యానము చెయ్యండి. రూపములు ధ్యానము చేయవద్దు. భ్రూమధ్యంలో లోపల వెలుగు వెలగాలి. దానిని గూర్చి ధ్యానము చేయండి. బయట మనము ఏ పూజ చేసినా దీపం వెలిగిస్తాము, అది ఈ లోపలి వెలుగునకు సంకేతము. దీపము వెలిగించటం దేవుడుకోసం

కాదు. దీపము వెలిగించేటప్పుడు, మనలో దీపము వెలగాలి. నాలో దీపము వెలిగించు అని చెప్పటమే దీపం పెట్టడములో అంతరార్థము. దీపము వెలిగించనప్పుడు, కనపడని వెలుగుగా వుండి వెలిగించగానే కనపడే వెలుగుగా అయినది. మనలో కనపడని వెలుగు, కన్పించే వెలుగుగా తయారు కావాలి. (ఉదా॥ ఎలక్ట్రిసిటీ కనబడని వెలుగు, లైట్ కన్పించే వెలుగు, బల్బు మూడవ నేత్రం.) ఈ కన్పించే వెలుగే మనలో మూడవ నేత్రం (ఋషులకు, శివునకు ఈ మూడవ నేత్రం ఉంది అంటారు). కనపడని వెలుగు వెలుగులకి, దేవతామూర్తులకు మూలము

అంటారు. కరెంట్ వలన బల్బు వెలుగుతోంది. సూర్యుడు మనకు ఎంతో వెలుగు యిస్తున్నాడు. కాని ఈ వెలుగు, ఆయనది కాదు. సూర్యునికి వెలుగునిచ్చే ఆయన ఒకడున్నాడు. ఆ వెలుగే 'సవితృ'. ఆయనకి వెలుగు ఇచ్చేవాడు 'ఆదిత్యుడు'. ఈ వెలుగు కనబడదు. దీని నుండి ఒక వెలుగు వచ్చి, దాన్నుండి మరొక వెలుగు వచ్చిన దానిని సూర్యుడుగా పిలుస్తున్నాము. ఇన్ని వెలుగులకి మూలము ఒక వెలుగు వున్నది, దానిని గాయత్రి మంత్రములో 'భర్గోదేవుడు' అన్నారు **(దేవః అస్య భర్గః).** మనకి కనిపించేవి, కనిపించనివి ఎన్నో వెలుగులుగా నక్షత్రములు,

పంద్రెండుగురు సూర్యులు ఉన్నారు. ఈ వెలుగు లన్నింటికి ఒక కేంద్రము వున్నది. దానిని సవితృ కేంద్రము అంటారు. ఇలాంటి సవితృ కేంద్ర ములు ఎన్నో ఉంటాయి. అవి అలా వెలుగుతూ వుంటాయి. ఈ వెలుగులను 'భర్గులు' అంటారు (ఇవి బల్బుల వంటివి). ఈ వెలుగులు కొన్ని తోక చుక్కలుగా, కొన్ని సూర్యగోళములుగా వెలుగు తుంటాయి. ఇన్ని సూర్యగోళాలకు కేంద్రముగా మూలమైనది ఒకటుంది. అది వెలగదు. ఆయన్ని దేవుడు అంటారు. అది కనబడకుండా, అన్నింటినీ వెలిగించే శక్తిగా వుంటుంది. అలాగే మనలో యిన్ని కేంద్రాలను

వెలిగించే మూలము ఎవరున్నారో ఆయననే ధ్యానిస్తూ ఉన్నాము. (**'ధీమహి, ధియో యో నః ప్రచోదయాత్**' అని అర్థము.)

మొత్తం సృష్టిలో నక్షత్రాలను, సూర్యుళ్ళను, అన్ని వెలుగులను వెలిగించి, రక్షించి, నడిపిస్తున్న వెలుగు ఒకటి వుంది, అది ఆడ – మగ కాదు అంటున్నాము. కనిపించని వెలుగుగా వుండి, కనిపించే వెలుగులను వెలిగించే శక్తిని ఆదిత్యులు అంటున్నారు. (ఎలక్ట్రిసిటీ వెలుగు కనిపించకుండా సమస్త విద్యుత్ పరికరాలను వెలుగిస్తున్నట్లుగా, అవ్యక్తమైన వెలుగును, మన నడినెత్తినవున్న దానిని ధ్యానిస్తున్నాము, దానిని

సహస్రారము అంటున్నారు. మనము పిలిస్తే ఆ శక్తి వస్తుంది. పిలవకపోతే అలా వుంటుంది. వెలుగులకు మూలమైన భర్గోదేవుని ధ్యానము చేస్తున్నాము. (విద్యార్థులు అనగా begging for education. అర్థించే వాళ్ళకి విద్య, ప్రార్థించే వాళ్ళకి వెలుగు వస్తుంది.)

**"భర్గో దేవస్య ధీమహి"** సృష్టిలో వెలుగులను వెలిగించే దేవుడు వున్నాడు, వానిని పిలుస్తాను అని అర్థం. *"భర్గో దేవస్య"*–*"భర్గః అస్య దేవః"* అని మాస్టరుగారు వివరణ యిచ్చారు. ఈ వెలుగుతున్న వారందరికి దేవుడు. ఆయనకు రూపము లేదు. అన్ని రూపములు ఆయనవే.

వివిధమైన రంగులు ఆయనకు లేవు. అన్నింటిలో నుండి ఆయన వెలుగుతాడు కాబట్టి అన్నీ రంగులుగా వుంటాయి. అన్ని శబ్దము లుగా, రూపములుగా భర్గోదేవుడు దిగిరావటం గాయత్రి యొక్క ముఖ్య ఉద్దేశ్యము. ఆయన మానవుల శిరస్సులో ఉంటాడని భావన చేసు కోవాలి.

**"తత్సవితు ర్వరేణ్యం"** = ఆయన ద్వారా వెలిగిన వెలుగు, మనలో ఫాలభాగంలో ఉంటుంది. మనము ప్రార్థన చేస్తున్నప్పుడు పై నున్న వెలుగు ఫాలభాగము లోనికి దిగివచ్చు చున్నట్లు భావన చెయ్యాలి. **"ధియః యోనః**

**ప్రచోదయాత్"** 'ధియః'=బుద్ధులు; 'యోనః' = మా బుద్ధులు; 'ప్రచోదయాత్' = ప్రచోదనము కావాలి. ఎవరి బుద్ధి వారిది, ఒక్కొక్కరిది ఒక్కొక్క లాగ పనిచేస్తుంది. సూర్యోదయానికి ముందే ఈ వెలుగు వస్తుంది. కనుక సరియైన బుద్ధిమంతులు ఆ సమయానికే తయారుగా వుండి, ఆ వెలుగును ప్రార్థిస్తారు. ఆ బుద్ధి మనకి కలిగించమని గాయత్రిని ప్రార్థించాలి. మనము బొట్టు పెట్టు కొనే ఫాలభాగమునకు కొద్దిగా పైన వుంటుంది బుద్ధి. ఈ బుద్ధి మనముగా ఉండి దానిపైన సవిత, దానిపై భర్గోదేవుడు ఉంటారు. భర్గోదేవుని ఆవాహన చేసి, ఆరాధించి ఈ సవిత అనే

వెలుగుని వరేణ్యం అని అడుగుతాము. 'వరేణ్యం' అంటే నన్ను ఆవహించు అని. (ఒక్క బల్బు వెలిగితే ఎంత వెలుగుంటుంది?) అలాగే మనలో బల్బు వెలిగినచో ఇదివరకు కనిపించని విషయములు కూడా కనిపించటం మొదలు పెడతాయి. మనందరిలో ఎంతో కనపడని చీకటి వున్నది, అది మనకు వెలుగుగా మారాలి. అంటే ఈ బల్బు వెలగాలి. అనగా ఆ వెలుగు మనలను వరించాలి. మనల్ని అనుగ్రహించాలి. **'సవితుః వరేణ్యం'** అంటే వెలుగు నన్ను పరిపూర్ణముగా వరించాలి. అప్పుడు మనలో వెలుగు వెలిగి, అది నుదురు మీదనుండి ఫాలభాగములోనికి

వచ్చి వెలిగితే మనకి మొత్తం వెలుగు వస్తుంది. అప్పుడు 'ఏకసంథాగ్రాహులు' అవుతారు. వారికి ఒక్కసారి చెపితే చాలు, పైనున్న బల్బు వెలిగి, దాని వెలుగు మన బుద్ధిపైపడి, మనం ఎందుకు జన్మించాము? ఏమి చెయ్యాలి? అనే విషయా లన్నీ తెలుస్తాయి. అన్నీ తెలుసుకునేందుకు మనలో స్విచ్‌ని, బల్బుని తయారు చేసి పెట్టారు; మనమే స్విచ్ వేసుకోవాలి, స్విచ్ వేస్తే బల్బు వెలుగు తుంది.

భర్గోదేవుని ఆరాధిస్తున్నాము కాబట్టి **'సవితృః వరేణ్యం'** అనగా ఆ వెలుగు నాలో వ్యాపించు గాక! అని ధ్యానము చేయటము వలన స్విచ్

వేస్తే, సవితృ అనే శక్తి మనలో కాలి వ్రేళ్ళవరకూ వ్యాపన చెందుతుంది. ఇలా రోజూ వెలుగు మనలో ప్రవేశిస్తే, మనలో కళ, కాంతి, రంగు వస్తుంది. లోపలి నుండి వస్తున్న వెలుగు కనుక అది మన లోనుండి ప్రసరిస్తుంది. (ఉదా॥ మాస్టర్ ఇ.కె. గారు తలంటి పోసుకొని బైటకి వస్తు న్నప్పుడు చూస్తే అందరినీ ఎంతో ఆకర్షించేవారు. అదే లోపలి వెలుగు. విపరీతమైన ఆకర్షణ ఉంటుంది.) **'ధియో యో నః ప్రచోదయాత్'** అంటే నా యొక్క బుద్ధిని, మా అందరి బుద్ధు లను ప్రచోదనం చేయు గాక అని కోరుతున్నాము. అందువలన మాస్టరుగారు, ప్రేయరును

అందరం కలసిచేద్దాము అనేవారు. ఒక ఇంట్లో అందరము కలిసి ప్రేయరు చేయని పరిస్థితి మనది. అలా చేస్తే మన బుద్ధులు ప్రచోదనము చెంది తిరుగులేని జీవితములు ఏర్పడతాయి. మనలో బుద్ధి ప్రచోదనమైతే పదార్థము, శక్తి, ప్రజ్ఞలను కలుపుతుంది గాయత్రి. కావున **"ఓం, భూర్భువః, సువః"** (Matter - Force - Consciousness). దీనిని ప్రచోదనము చేసేది సవితృ దేవత, దీనిని నడిపించేది భర్గోదేవత. కావున ఈ మంత్రము చేసుకొనటానికి మనం ఏం చెయ్యాలి?

**"భూర్భువ స్సువః । తత్ సవితుర్వ రేణ్యం**

**భర్గో దేవస్య, ధీమహి । ధియోః, యోనః, ప్రచో దయాత్ ॥**” ఇలా చేస్తే సృష్టికి దైవమైన భర్గోదేవుడు వెలుగుగా దిగివస్తాడు. ఆ వెలుగు మన బుద్ధులను ప్రచోదనము చేసి మనలను నడిపిస్తుంది. మన తెలివిని, శక్తిని, శరీరాన్ని నడిపిస్తుంది, మనలో మూడుగా ‘**భూః, భువః, సువః**’ అనేవి ఉన్నవి. బొడ్డు క్రిందిభాగం భూ లోకము (Matter), బొడ్డు నుండి కంఠము వరకు భువర్లోకము (Force), కంఠము నుండి భ్రూ మధ్యము వరకు సువర్లోకము (ప్రజ్ఞ– Consciousness). ఈ మూడు లోకాలను పరి పాలించే దైవము వెలుగుగా ఉన్నాడు. వెలగ

కుండా పైన ఉన్నాడు అని ధ్యానము చేస్తూ మొత్తం వెలుగుని పై నుండి క్రింద పాదాల వరకు నింపుతూ రావాలి. అప్పుడు మొత్తం వెలుగులో స్నానం చేసినట్లు అవుతుంది. (ఉదా॥ ఒక చక్కని వెలుగులో shower bath చేసినట్లు) Shower of light అని భావించాలి. రోజూ గాయత్రి చేస్తే జబ్బులు రావు. ఉత్సాహంగా, కాంతివంతంగా ఉంటారు. వారు గాయత్రి చేస్తున్నది, లేనిది, వారి ముఖము చూస్తే తెలుస్తుంది. గాయత్రిని అర్థవంతంగా, వెలుగు స్నానముగా చెయ్యాలి. ఆడవారు కూడా మగవారివలె గాయత్రి చేయవచ్చును అని

మాస్టర్  ఇ.కె. గారు చెప్పారు. నేడు విదేశాలలో కూడ అందరికీ గాయత్రి గూర్చి తెలుసు. (ఆది వారము వస్తే విశ్రాంతి పొందాలని కాదు ఆలోచన చెయ్యాల్సింది. ఆ రోజు మీరు కొంత సమయము గాయత్రి చేద్దామని, ఇంకా వెలుగు నింపుకొందామని ప్రయత్నించండి. గాయత్రి మంత్రోపాసనకు ఆదివారం చాలా ముఖ్యం.) **"ఎవరైతే సూర్యోదయానికి ముందు లేచి తలారా స్నానము చేసి గాయత్రి చేస్తారో వారు నాతో ఉండగలరు"** అని మాస్టర్ ఇ.కె. గారు చెప్పారు.

సూర్యోదయ వేళకు ముందే లేచి తూర్పు

ముఖంగా కూర్చొని, గురుస్మరణ చేసి, గాయత్రిని జపించి, ఆ వెలుగును మొత్తం శరీరమంతా నింపుకొని, దానిలో స్నానమాచ రించి, మౌనంగా కూర్చొని దానిలో నిమగ్నమై ఉండాలి. బైటికి ఉచ్చరించటం వలన పరిసర ములు పవిత్రీకరణ చెందుతాయి. మన లోపలి పద్మములు ఆ వెలుగు వలన వికసిస్తాయి, అన్ని చక్రములు పద్మములుగా వికసిస్తాయి. అదే యోగము. (ప్రస్తుతం పిల్లలు అనారోగ్యానికి గురికాకుండా, మన శరీరంలోని కణాలన్నీ వెలుగుతో నింపడానికి, చురుకైన బుద్ధి, విచక్షణ కోసము గాయత్రి చెయ్యాలి. రోజూ ఉదయం,

మధ్యాహ్నం 12 గంటలకు, సాయంత్రం ఇలా మూడుసార్లు చెయ్యాలి. (ఏ రోజు గాయత్రి చెయ్యరో ఆ రోజు భోజనం చెయ్యను అని నియమం పెట్టుకోండి.) మనలో ఈ వెలుగును నింపుకొంటే 12 సంవత్సరాలలో బాగా తయారవుతాము.

## మంత్ర వివరణము

**గా**యత్రి అనగా గానము చేసేకొద్దీ రక్షించేది, మనకి దారి చూపేది, మనలను మనము ఒక వెలుగుగా తెలుసుకొనేటట్లు చేసేది.

**ఓం భూర్భువస్సువః ।**

**"ఓం తత్సవితు ర్వరేణ్యం ।**
**భర్గో దేవస్య ధీమహి ।**
**ధియో యో నః ప్రచోదయాత్ ॥"**

24 అక్షరముల గాయత్రి, 8 అక్షరములు ఒక పంక్తిగా, 3 పంక్తులలో ఇచ్చారు. దీనిని 24 అక్షరముల గాయత్రీ ఛందస్సు అన్నారు. దీనిని విశ్వామిత్రమహర్షి ఇచ్చారు.

దైవము దిగివస్తుంటే బుద్ధిమాంద్యము వలన మనకి నిద్ర వస్తుంది. జపము చేస్తు న్నప్పుడు నిద్ర పోతుంటారు, క్రమముగా గాయత్రి గానము వలన ఇదికూడా పోతుంది. లోపల వెలుగుల జలపాతము దిగివస్తున్నట్లుగా చెయ్యండి. 'అగ్నిర్దేవత' అన్నారు, అనగా అగ్ని వెలుగే కనుక దానిని ఈ విధముగనే ఆహ్వా నించాలి.

భర్గోదేవుడిని ప్రార్థిస్తున్నాము, సవితృ దేవత మనలను ఆవరించాలి, మా బుద్ధులు ప్రచోదనము కావాలి అంటున్నాము. ముందు బైటికి తర్వాత లోపలకి వెలుగుని ఆహ్వానిస్తూ

చెయ్యాలి. ఇలా గాయత్రి వెలుగులను పెంపొందించుకొని, వ్యాప్తి చెందించుకోవాలి. ఇలా వెలుగుమయమైన జీవనము కలిగితే ఎన్ని ఉపద్రవాలొచ్చినా మనకి ఏమీ కాదు. నిద్ర నుండి మేల్కొనటం ఎక్కడినుండి వస్తుందో- ఆలోచన, తెలివి అన్నీ దానినుండే వస్తాయి. మనకి ఉదయం తెలివి తెప్పిస్తున్నది గాయత్రి. సరియైన సమయాలలో పిచ్చిపనులు చేయకుండా చూసేది గాయత్రి. అన్ని విషయాలలో అన్నివిధాలా మనకి రక్షణ ఉంటుంది. మన లోపల ఒక వెలుగు టార్చి ఉన్నది. అది మనకి మార్గము చూపిస్తే ఎంతో బావుంటుంది. అలా

పనిచేసే మంత్రము గాయత్రి. కనుకనే గాయత్రిని మించిన మంత్రము, దేవత లేవు అన్నారు ఋషులు. వెలుగు రూపము లన్నింటికి మూలరూపమైన గాయత్రిని మనము ధ్యాని స్తుంటే అంతకు మించిన దైవము ఏముంది? ఈ వెలుగునే సకల రూపాలుగా ధ్యానము చేస్తే భగవంతుడు వస్తాడు (ఉదా॥ పూరీల పిండితో ఏమైనా చేయవచ్చు, మన ఇష్టము). సృష్టికి మూలమైన దీనిని ముందు చెయ్యండి అన్నారు పెద్దలు. ఇది చేయాలి అంటే దీనిని మనకు అందించిన గురువుగారిని ముందు తలచుకొని, ఇలా ప్రార్థన చేయాలి. **“మీ అనుగ్రహము, కరుణ**

**చేత, ఈ వెలుగు మీకు వెలిగినట్లుగా నాకూ వెలిగేటట్లు ఆశీర్వదించండి. నాకు తోడ్పాటు కలిగించి మీ ఆశీర్వచనముతో ఆ వెలుగు చూపించిన మార్గమును అనుసరిస్తాను."**

ఇలా గాయత్రి చెయ్యాలి. అప్పుడు దేని కోసమూ మనము పరిగెత్తనక్కరలేని స్థితి వస్తుంది. ఆ వెలుగు మనలో వున్నది అనటానికి మాస్టర్ ఇ.కె. గారు **"నాలోన గల వెలుగు"** అనేది చెప్పారు. **'May the light in me'** వస్తే కదా, **'be the light before me'** అనేది వస్తుంది. మాస్టర్ ఇ.కె.గారు కొన్ని వేలమందికి మార్గదర్శకులు అయ్యారు. ఆయన

శిష్యులైన ప్రతి ఒక్కరూ గాయత్రి చెయ్యాలి. సూటి యైన మార్గములో వెడితే బావుంటుంది. ఉదయాన్నే శరీరానికి స్నానము (shower of water), బుద్ధికి కాంతిస్నానం (shower of light) అవసరం (పెద్దలు దేహానికి స్నానం ఎటువంటిదో, మనస్సుకి ధ్యానము అటు వంటిది అన్నారు.) మనస్సులో ధ్యానము చేస్తున్నప్పుడు, వివిధ మతాల దేవతలను ప్రేయరు చేయనవసరము లేదు. ఏ దేవుడైనా ఒకే వెలుగు రూపము, ఆ వెలుగు నుండి వచ్చిన రూపాలే అన్ని దేవుళ్ళు. మనము అది మరచి పోయాము. ఆ వెలుగును వెలిగించేది ఒకటుంది.

ఆ వెలుగు దేవుడు, దాన్ని వెలిగించేది దేవత అవుతుంది. అందుకే అమ్మవారిని గాయత్రి దేవతగా ఆరాధిస్తాము. అయ్యవారు కూడా అదే! అదే అమ్మవారు - అయ్యవారు కనుక అర్ధనారీశ్వర తత్త్వముగా చెప్పారు.

వెలగని వెలుగుగా సహస్రారములో భర్గో దేవుడు ఉండి, మన ఫాలభాగమున, బుద్ధి యందు సవితగా వెలిగి అక్కడి నుండి వెలుగు జలపాతముగా, మన దేహమునందు అంతటా ప్రవహించి, మనము వెలుగుగా అయ్యేటట్లు చేస్తుంది. ఈ భావనతో గాయత్రి చెయ్యండి. 24 సార్లు మూడు పూటలా చెయ్యండి, లేకపోతే

ఒక్కసారైనా చెయ్యండి. ఆ వెలుగును మీ యందు నింపుకొని తరించండి.

స్వస్తి.

## OTHER BOOKS THROUGH
## MASTER K. PARVATHI KUMAR

*The following books are available in: English (E), German (G), Spanish (S), French (F), Hebrew (H), Telugu (T), Hindi (HI) and Kannada (K) languages.*

**BOOKS :**

| | | |
|---|---|---|
| 1. | Agni (E/G/S) | 60-00 |
| 2. | Amanaskudu (T/K) | 18-00 |
| 3. | Antardarsana Dhyanamulu (T) | 100-00 |
| 4. | Anveshakudu (T) | 60-00 |
| 5. | Asangudu (T) | 15-00 |
| 6. | Ashram Leaves (E/G/S) | 100-00 |
| 7. | Ayurvedic Principles (E) | |
| 8. | Bharateeya Sampradayamu (T/Hi) | 10-00 |
| 9. | Cow ('Govu' Mahatyam Vivarana) (E/T/K) | 20-00 |
| 10. | Devapi Maharshi Bodhalu (T/Hi) | 60-00 |
| 11. | Dhanakamuni Katha (T) | 25-00 |
| 12. | Doctorine of Eternal Presence (E) | 10-00 |
| 13. | Gayatri Mantra - Avagahana (T) | 10-00 |
| 14. | Geetopanishad - Gnana Yogamu (T) | 25-00 |
| 15. | Geetopanishad - Karma Yogamu (T) | 20-00 |

| | | |
|---|---|---|
| 16. | Geetopanishad - Sankhya Yogamu (T) | 25-00 |
| 17. | Geetopanishad - Karmasanyasa Yogamu (T) | 20-00 |
| 18. | Geetopanishad - Dhyana Yogamu (T) | 40-00 |
| 19. | Good Friday (E/G/S/F/H) | 10-00 |
| 20. | Gurupaduka Sthavam (E) | |
| 21. | Health & Harmony (E) | 120-00 |
| 22. | Hercules-The Man and the Symbol (E/G/S/F) | 100-00 |
| 23. | Himalaya Guru Parampara (T/Hi) | 12-00 |
| 24. | Jupiter-The Path of Expansion (E/G/S) | 40-00 |
| 25. | Jyotirlinga Yatra (T) | 20-00 |
| 26. | Katha Deepika (T) | 40-00 |
| 27. | Listening to Invisible Master (E/G/S/F/H) | 20-00 |
| 28. | Lord Maitreya-The World Teacher (E/G/S/F/H) | |
| 29. | Maitreya Maharshi Bodhalu (T/Hi) | 60-00 |
| 30. | Mana Mastaru Garu (T) | 60-00 |
| 31. | Mantrams-Their Significance and Practice (E/G/S) | 35-00 |
| 32. | Maria Magdalena (E/S/G/F) | |
| 33. | Marriage-A Sacrament (E) | |
| 34. | Maruvu Maharshi Bodhalu (T/Hi) | 60-00 |
| 35. | Master C.V.V. (Birthday Message) (T) | 30-00 |
| 36. | Master C.V.V. Noothana Yogamu (T) | 20-00 |
| 37. | Master C.V.V. Yogamu (T) | 20-00 |

| | | |
|---|---|---|
| 38. | Master C.V.V. Yogamu-Karma Rahityamu (T) | 10-00 |
| 39. | Master C.V.V. - May Call !(E/G/S) | 100-00 |
| 40. | Master C.V.V. - May Call ! II (E) | 100-00 |
| 41. | Master C.V.V. The Initiator - Master E.K. The Inspiror (E) | 15-00 |
| 42. | Master C.V.V. - Saturn Regulations | 125-00 |
| 43. | Master E.K. - The New Age Teacher (E/G/S) | 70-00 |
| 44. | Mithila-A New Age Syllabus (E/G/S) | 100-00 |
| 45. | Occult Meditations (E/G/S) | 100-00 |
| 46. | Omkaram (T) | 30-00 |
| 47. | On Change (E/G/S) | 50-00 |
| 48. | On Healing (E/G/S) | 100-00 |
| 49. | On Love (E/G/S) | 50-00 |
| 50. | On Service (E/G/S) | 50-00 |
| 51. | On Silence (E/G/S) | 50-00 |
| 52. | Pranayamam (T) | 10-00 |
| 53. | Prayers (E/G/S) | 100-00 |
| 54. | Rudra (E/G/S) | 30-00 |
| 55. | Sankhya - The Sacred Doctrine (E/G/S) | 75-00 |
| 56. | Saraswathi - The Word (E/G/S) | 60-00 |
| 57. | Saturn-The Path of Systematised Growth (E/G/S) | 40-00 |
| 58. | Shodasopachara Pooja - Avagahana (T) | 10-00 |
| 59. | Sound-The Key and its Application (E/G/S) | 40-00 |

| | | |
|---|---|---|
| 60. | Spiritualism - Business and Management (E/G/S) | 25-00 |
| 61. | Sri Dattatreya (E/G/S/T/Hi) | 33-00 |
| 62. | Sri Gurupaduka Sthavam (T) | 30-00 |
| 63. | Sri Krishna Namamrutham (T) | 25-00 |
| 64. | Sri Lalitha-1 (T) | 40-00 |
| 65. | Sri Lalitha-2 (T) | 40-00 |
| 66. | Sri Lalitha-3 (T) | 40-00 |
| 67. | Sri Lalitha-4 (T) | 40-00 |
| 68. | Sri Lalitha-5 (T) | 40-00 |
| 69. | Sri Lalitha-6 (T) | 40-00 |
| 70. | Sri Sastri Garu (E/G/S/F/T/H) | 40-00 |
| 71. | Sri Shiridi Sai Sayings (E/G/S/T/Hi) | 80-00 |
| 72. | Steps on Silence (E) | 75-00 |
| 73. | Suvarna Sopanamulu | |
| 74. | The Aquarian Cross (E/G/S) | 100-00 |
| 75. | The Aquarian Master (E/G/S) | 75-00 |
| 76. | The Doctorine of Ethics (E) | 35-00 |
| 77. | The Etheric Body (E/G/S) | |
| 78. | The Path of Synthesis (E) | 40-00 |
| 79. | The Splendor of Seven Hills (E/T/Hi) | 15-00 |
| 80. | The Teachigs of Lord Sanatkumara | 150-00 |
| 81. | The Theosophical Movement (E/G/S) | 60-00 |
| 82. | The White Lotus (E/G/S) | 20-00 |

| | | |
|---|---|---|
| 83. | Time - The Key (E/G/S) | |
| 84. | Uranus - The Alchemist of the Age | 150-00 |
| 85. | Venus - The Path of Immortality (E/G/S) | 80-00 |
| 86. | Violet Flame Invocation (E/G) | 60-00 |
| 87. | Vrutrasura Rahasyam (T) | 35-00 |
| 88. | Varunagraha Prabhavamu (T) | 22-00 |
| 89. | Wisdom Buds (E/S) | 20-00 |
| 90. | Wisdom Teachings of Vidura (E/G/S) | 80-00 |
| 91. | Moon & Spiritual Astrology (S) | |
| 92. | The Death & Reincarnation (S) | |
| 93. | Commentary on Om Namonarayanaya (S) | |
| 94. | Master Jesus, Life and Teachings (S) | |
| 95. | The Science of Ayurveda & Homoeopathy (S) | |
| 96. | The Teachings of Master D.K. (S) | |
| 97. | The Human Constitution (S) | |
| 98. | The Masters of Wisdom (S) | |
| 99. | The Path of Meditation (S) | |
| 100. | Stories for Disciples (S) | |
| 101. | Spirituality in Daily Life (S) | |
| 102. | Special Practices for Disciples (S) | |
| 103. | Fundamentals of Health & Healing (S) | |
| 104. | Ganesha, The Cosmic Lord of Groupings (S) | |
| 105. | Astrology and Healing (S) | |

**DHANISHTA OTHER PUBLICATIONS**

| | | |
|---|---|---|
| 1. | Puranapurushuni Pooja Vidhanam (T) | 10-00 |
| 2. | Sarannavaratra Pooja Vidhanamu (T) | 30-00 |
| 3. | Sri Dattatreya Pooja Vidhanamu (T) | 10-00 |
| 4. | Sri Hanuman Chalisa (T) | 15-00 |
| 5. | Sri Mahalakshmi Pooja Vidhanamu (T) | 12-00 |
| 6. | Sri Rama Pooja Vidhanamu (T) | 10-00 |
| 7. | Sri Siva Hridayamu (T) | 5-00 |
| 8. | Sri Siva Pooja (T) | 15-00 |
| 9. | Sri Soukumarya Satakam (T) | 10-00 |
| 10. | Sri Surya Pooja Vidhanamu (T) | 7-00 |
| 11. | Sri Venkateswara Pooja Vidhanamu (T) | 8-00 |
| 12. | Vinayaka Vratakalpamu (T) | 25-00 |
| 13. | Vishnu Sahasranamam (T) | 12-00 |
| 14. | Sri Rama Charitramu (T) | |
| 15. | Sri Subrahmanya Pooja Vidhanamu (T) | 10-00 |
| 16. | Sri Yoga Ganapathi Pooja Vidhanamu (T) | 12-00 |